సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 11 । జూన్ । 2023

ఆకట్టుకున్న నాటకోత్సవాలు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రవీంద్రభారతిలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గొల్ల రామవ్వ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

సుభాష్‌నగర్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంఆర్‌సెట్) కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల చైర్మన్ మల్లారెడ్డి విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వీఎస్‌కే రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
39.2°	27.0°

న్యూస్‌రీల్

దివ్యాంగుల బంధు ప్రవేశపెట్టాలి



చాదర్‌ఘాట్: దళితబంధు తరహాలో ప్రభుత్వం దివ్యాంగుల బంధు ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర శారీరక వికలాంగ ఉద్యోగ సాధన సమితి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం దివ్యాంగుల సాధికారత శాఖ డైరెక్టర్ శైలజకు వినతిపత్రం సమర్పించారు. శారీరక వికలాంగుల రోస్టర్ పాయింట్ 10లోకి మార్చాలని, ఏదైనా కేటగిరీ వారు లేకపోతే క్యారీ ఫార్వర్డ్ చేయాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలను పది రోజుల్లో నెరవేర్చకపోతే దీక్ష చేపడతామన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల వికలాంగ హాస్టళ్ల విద్యార్థులు పాల్గొన్నారు.

'పైడిమర్రి' జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జూలూరి గౌరీశంకర్

కాచిగూడ: దేశంలోని అన్ని రాష్ట్రాల పాఠ్యపుస్తకాల్లో భారత జాతీయ 'ప్రతిజ్ఞ' రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను చేర్చాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతి సందర్భంగా శనివారం నారాయణగూడలోని జాహ్నవి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాతే విస్తృతంగా తెలంగాణ సాహితీవేత్తల రచనలు వెలుగులోకి వచ్చి పాఠ్యాంశాలవుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2015లో పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావును చేర్చడమే కాకుండా 5, 9 తరగతి సిలబస్‌లో పైడిమర్రిపై పాఠ్యాంశాలలో పెట్టారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్లా అన్నెపర్తిలో పుట్టిన పైడిమర్రి దేశానికి 'ప్రతిజ్ఞ' ప్రార్థనాగీతాన్ని అందించిన దేశభక్తుడు, గొప్ప రచయిత అని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సెన్సార్ బోర్డు మెంబర్ శివనారాయణ, జాహ్నవి కళాశాల చైర్మన్ ఎ.రమేశ్వర్ పాల్గొన్నారు.

ముగిసిన చేపప్రసాదం పంపిణీ

అబిడ్స్/గన్‌ఫౌండ్రీ: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని కుటుంబ సభ్యుల చేపప్రసాద పంపిణీ 2వ రోజు శనివారం ఉయం 10 గంటలకు ముగిసింది. శుక్రవారం వారం ప్రారంభమైన చేపప్రసాదాన్ని రాత్రంతా కొనసాగించారు. ఉదయం 10 గంటల సమయంలో పంపిణీ కార్యక్రమాన్ని ముగించి పాతబస్తీలోని ఇంటి వద్ద కొన్నిరోజుల పాటు చేపప్రసాదం పంపిణీ చేస్తామని బత్తిని కుటుంబీకులు తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది తరలివచ్చారు. వారందరికీ చేపప్రసాదం పంపిణీ చేశారు. పలు శాఖల అధికారులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం సెంట్రల్‌జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ పూర్ణచందర్, ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ప్రసాద్‌లు చేపప్రసాద ముగింపు ఏర్పాట్లను పర్యావేక్షించి చివరగా వచ్చినవారందరికీ చేపప్రసాదం వేయించారు. బత్తిని కుటుంబ సభ్యులు పంపిణీ చేసిన చేపప్రసాదం విజయవంతం చేసినా పలు శాఖల అధికారులు, ఎగ్జిబిషన్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, బీఆర్ఎస్ నాయకులకు, సహకరించిన పలు అసోసియేషన్ల వారికి రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.... పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలందరికి ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారన్నారు. ప్రభుత్వశాఖల అధికారులు మూడురోజుల పాటు రేయింబవళ్లు చేప ప్రసాద పంపిణీకి కృషి చేశారని పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

వార్డు ఆఫీసులతో సుపరిపాలన

వికేంద్రీకరణతోనే సమస్యల పరిష్కారం

- వార్డు అధికారులపై ఎంతో బాధ్యత ఉంది
- కుక్కకాటు మరణాలతో గుండె కలుక్కుమంటోంది
- మంత్రి కేటీఆర్

సాక్షి, సిటీబ్యూరో/మాదాపూర్: పరిపాలన సౌలభ్యం, సుపరిపాలన కోసమే వార్డు ఆఫీసులను నెలకొల్పుతున్నట్లు మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం హైటెక్స్‌లో జరిగిన సుపరిపాలన దినోత్సవంలో భాగంగా వార్డు ఆఫీస్ అవగాహన శిక్షణలో ఆయన ప్రసంగించారు. పరిపాలన వికేంద్రీకరణతోనే సమస్యల పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో స్వపరిపాలన వచ్చిందని, సుపరిపాలన కూడా రావాలనేదే లక్ష్యమన్నారు. ఇందుకోసమే వేగవంతంగా పరిపాలన సంస్కరణలను చేపట్టినట్లు తెలిపారు. జనమే కేంద్ర బిందువుగా, సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా పని చేస్తే ఏ ప్రభుత్వమైనా ప్రశంసలు పొందుతుంద న్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత ఉన్నతమైన సేవలు అందించేందుకు వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో రోజువారీగా 8000 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతోందని, సెప్టెంబర్ నాటికి పూర్తిస్థాయిలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చేస్తున్న నగరంగా హైదరాబాద్ నిలువబోతోందని చెప్పారు.

ఎంతో అవమానకరం..

కుక్కకాట్లతో బాలుడు మృతి చెందిన దృశ్యాలు చూస్తే ఎవరికైనా గుండె కలుక్కుమంటుందంటూ మంత్రి కేటీఆర్ తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. కుక్కకాట్లతో మరణాలు అవమానకరమన్నారు. కుక్కలకు తెలియదు కేటీఆర్ కొడుకా.. మంత్రి కొడుకా.. అధికారి కొడుకా అని. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. అంతరిక్షంలోకి రాకెట్లు పంపడమే కాదు. వీధికుక్కలు, దోమల సంగతి కూడా మనమే చూడాలన్నారు. ప్రజలు అద్భుతాలు ఆశించడం లేదని, కనీస సదుపాయాలే కోరుతున్నారన్నారు. ప్రతి శనివారం రీథింక్ కార్యక్రమం కింద పనికిరాని వ్యర్థాలు సేకరిద్దామని వెల్లడించారు.

ప్రతీ మురుగు నీటిచుక్క శుద్ధి..

ఆగస్టు చివరి నాటికి నగరంలో ఉత్పన్నమయ్యే ప్రతీ మురుగునీటి చుక్కను శుద్ధి చేయబోతున్నామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. దేశంలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్ అవతరిస్తుందని పునరుద్ఘాటించారు. జలమండలి ఆధ్వర్యంలో రూ.3866 కోట్లతో కొత్తగా 31 ఎస్టీపీలు నిర్మిస్తున్నామని.. ఇవి అందుబాటులోకి వస్తే మురుగు శుద్ధి సామర్థ్యం 2 వేల ఎంఎల్డీలకు చేరుతుందన్నారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 9 శాతం మాత్రమే మురుగు శుద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, జీహెచ్ఎంసీ పరిధిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పురపాలక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, సీడీఎంఏ కమిషనర్, డైరెక్టర్ సత్యనారాయణ, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ లోకేష్ కుమార్, జలమండలి ఎండీ దానకిశోర్, ఈడీ ఎం.సత్యనారాయణ, డైరెక్టర్లు అజ్మీరా కృష్ణ, శ్రీధర్ బాబు, వీఎల్ ప్రవీణ్ కుమార్, సీజీఎంలు పాల్గొన్నారు.

శివారుకు సిటీ బస్సు

ఆర్టీసీ సర్వీసుల రూట్ పొడిగింపు

- నేరుగా లాస్ట్‌మైల్ కనెక్టివిటీ
- క్యాబ్‌లు, ఆటోల పోటీని తట్టుకునేలా..
- ఔటర్ వరకు అందుబాటులోకి..



సాక్షి, సిటీబ్యూరో: గండిమైసమ్మ నుంచి హైటెక్ సిటీకి వెళ్లేందుకు మియాపూర్ వరకు వచ్చి అక్కడి నుంచి మరో బస్సు మారాలి. ఈసీఐఎల్ నుంచి షామీర్‌పేట్‌కు వెళ్లే ప్రయాణికులు సుచిత్ర వద్ద మరో బస్సెక్కాలి. ప్రతి రోజు వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రూట్‌లలో రెండు బస్సులు మారాల్సి రావడంతో ప్రయాణికులు సిటీ బస్సులకు ప్రత్యామ్నాయంగా ఆటోలను ఎంపిక చేసుకుంటున్నారు. ఒక్క ఈ రెండు మార్గాల్లోనే కాదు.. నగరంలోని అనేక రూట్‌లలో నేరుగా బస్సు సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆర్టీసీ అధ్యయనంలో వెల్లడైంది. ఈ క్రమంలో ప్రయాణికుల డిమాండ్, రద్దీ ఉన్న రూట్‌లలో లాస్ట్‌మైల్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చేవిధంగా ఆర్టీసీ అధికారులు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే కొన్ని రూట్‌లను పొడిగించి ఈ తరహా బస్సులను అందుబాటులోకి తెచ్చారు. తాజాగా మరిన్ని రూట్‌లపైన దృష్టి సారించారు. ముఖ్యంగా ఐటీ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది, ఔటర్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నగరంలోకి రాకపోకలు సాగించే ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూట్‌ల పొడిగింపును చేపట్టినట్లు ఆర్టీసీ అధికారి ఒకరు తెలిపారు.

సాఫీగా ప్రయాణం..

- జగద్గిరిగుట్ట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రతి రోజు వందలాది మంది హౌస్‌కీపింగ్ సిబ్బంది ఐటీ సంస్థల్లో పని చేసేందుకు హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ వైపు ప్రయాణం చేస్తారు. కానీ ఈ ప్రయాణికులంతా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వద్ద బస్సులు మారాల్సి ఉంటుంది. ఇందుకోసం రోడ్డు దాటాలి. ఇది చాలా మంది మహిళా ప్రయాణికులకు ఎంతో ఇబ్బందిగా ఉన్నట్లు ఆర్టీసీ గుర్తించింది. జగద్గిరిగుట్ట నుంచి నేరుగా ఐటీ కారిడార్‌లకు చేరుకొనేలా బస్సులను నడిపేందుకు చర్యలు చేపట్టారు.
- ఈసీఐఎల్ నుంచి మేడ్చల్, షామీర్‌పేట్‌లకు వెళ్లేందుకు గతంలో రెండు బస్సులు మారాల్సి ఉంది. దీంతో ఈసీఐఎల్ నుంచి రెండు వైపులా నేరుగా వెళ్లేందుకు బస్సులను అందుబాటులోకి తెచ్చారు. ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్లే బస్సులు ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మెహిదీపట్నం చౌరస్తాలో మలుపు తిప్పుకోవడం ఎంతో కష్టంగా మారింది. మరోవైపు మెహిదీపట్నం నుంచి మంచిరేవుల వైపు వెళ్లేవారు రెండు బస్సులు మారాల్సి వస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉప్పల్–మెహిదీపట్నం (113ఎం) బస్సులను కొన్నింటిని మంచిరేవుల వరకు పొడిగించారు. ఈ బస్సులు బోడుప్పల్ కాలనీ నుంచి మంచిరేవుల (113/120ఎం) వరకు నేరుగా రాకపోకలు సాగిస్తాయి. బోడుప్పల్ నుంచి నేరుగా నానల్‌నగర్, షేక్‌పేట్, పుప్పాలగూడ, మంచిరేవుల వరకు వెళ్లే ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకోవచ్చు.
- లింగంపల్లి నుంచి నల్లగండ్ల మీదుగా క్యూసిటీ వరకు మరో కొత్త రూట్‌ను సైతం ఎంపిక చేశారు. మేడ్చల్ వైపు నుంచి ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు మెహిదీపట్నం వరకు ప్రయాణం చేస్తున్నారు. కానీ.. సికింద్రాబాద్‌లో దిగి మెహిదీపట్నం బస్సెక్కాల్సి ఉంటుంది. పద్మవ్యూహాన్ని తలపించే సికింద్రాబాద్ ట్రాఫిక్ వలయాన్ని దాటుకొని బస్సెక్కేందుకు ప్రయాణికులు చాలా కష్టపడాల్సివస్తోంది. ఈ ఇబ్బందులను తొలగించేందుకు మేడ్చల్ నుంచి బేగంపేట్ మీదుగా మెహిదీపట్నానికి డైరెక్ట్ బస్సును ప్రవేశపెట్టారు.

స్కూల్ వేళలకు అనుగుణంగా 2 వేల ట్రిప్పులు

ఈ నెల 12వ తేదీ సోమవారం నుంచి స్కూళ్లు తిరిగి తెరుచుకోనున్నాయి. విద్యార్థుల డిమాండ్ మేరకు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. పిల్లలు ఉదయం స్కూళ్లకు వెళ్లేందుకు సాయంత్రం తిరిగి ఇళ్లకు చేరుకొనేందుకు వీలుగా బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ వెంకన్న తెలిపారు. సికింద్రాబాద్ రీజియన్‌లో ప్రతి రోజు సుమారు వెయ్యి ట్రిప్పులను అదనంగా నడపనున్నారు. హైదరాబాద్ రీజియన్‌లోనూ మరో వెయ్యి ట్రిప్పులను నడుపుతారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరక తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి.

ఔటర్‌కు అందుబాటులో..

- శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వరకు ఇటు ఘట్కేసర్ నుంచి మేడ్చల్ వరకు ఔటర్‌కు ఆనుకొని ఉన్న కాలనీలను, గ్రామీణ ప్రాంతాలను కనెక్ట్ చేసేవిధంగా బస్సులను నడిపేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.
- సర్వీస్‌రోడ్డు మార్గాల్లో సిటీ బస్సులను అనుసంధానం చేయడం వల్ల ప్రయాణికులకు నిరాటంకమైన రవాణా సదుపాయం లభించనుంది. 'ఉబెర్. ఓలా వంటి సదుపాయాల వల్ల చాలా వరకు ప్రయాణికులు నేరుగా గమ్యానికి చేరుకొనేందుకే మొగ్గు చూపుతున్నారు. మారిన ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని ఒక అధికారి వివరించారు.

బీజేపీ నేతల మాటలన్నీ అబద్ధాలే



కేపీహెచ్‌బీ కాలనీలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభీపూర్ రాజు తదితరులు

మెడికల్ కళాశాలల ఏర్పాటు ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే

- ఈ నెల 14 నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు
- కూకట్‌పల్లిలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ: బీజేపీ నాయకులు అబద్ధపు మాటలతో తెలంగాణ ప్రజలను మోసపుచ్చేందుకు యత్నించడం సిగ్గుచేటని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ 5వ ఫేజులో రూ.58 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆస్పత్రి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభీపూర్ రాజులతో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రెండేళ్ల పాటు ముఖ్యమంత్రి వద్దకు, తన వద్దకు పట్టువదలని విక్రమార్కుడిలా తిరిగి 100 పడకల ఆస్పత్రి వచ్చేలా కృషి చేశారని తెలిపారు. ఎర్రగడ్డలో, పటాన్ చెరువు వద్ద తెలంగాణ ప్రభుత్వం 1000 పడకల టిమ్స్ ఆసుపత్రి నిర్మిస్తుందని చెప్పినప్పటికి కేపీహెచ్‌బీ కాలనీలో అత్యధిక జనాభా ఉన్నారంటూ నూతన ఆస్పత్రి కోసం పట్టుబట్టారని ఎమ్మెల్యేను అభినందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల కోసం సుమారు రూ.500 కోట్లు ఖర్చు పెట్టి దరఖాస్తు చేస్తే నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు జారీ చేసిందన్నారు. అనుమతుల పట్ల బీజేపీ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటూ కేంద్రమే మెడికల్ కళాశాలలను మంజూరు చేసినట్లు ప్రకటించుకుంటున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ముందు చూపు వైద్యవిద్య రంగాన్ని ఆధునికీకరించారని తెలిపారు. వైద్య విద్య కోసం ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలోనే 8,340 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ నెల 14 నుంచి రాష్ట్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. తల్లి బలంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ బలంగా ఉంటుందని, అందుకే గర్భిణులకు రెండు దఫాలుగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెపు మహిపాల్ రెడ్డి, కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధూంధాంగా బోనాలు: మంత్రి తలసాని

ఈ నెల 22 నుంచి ఉత్సవాలు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

గోల్కొండ: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ధూంధాంగా నిర్వహిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ నెల 22న ప్రారంభం కానున్న గోల్కొండ కోట బోనాల ఉత్సవాలపై శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోట బోనాలకు రూ. 10 లక్షలు ప్రత్యేకంగా కేటాయించిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరిగే ఏర్పాట్లకు దాదాపు రూ.10 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గోల్కొండతో పాటు రాష్ట్రంలో బోనాలు జరిగే వివిధ దేవాలయాలకు ముఖ్యమంత్రి రూ.15 కోట్లు కేటాయించారన్నారు. ఈసారి వివిధ దేవాలయాలకు బోనాల ఉత్సవాల కంటే ముందే ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జోనల్ కమిషనర్ రవి కిరణ్, నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, హారూన్ ఫరాన్, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, ఈఓ శ్రీనివాసరాజు, పురావస్తుశాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రకాంత్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ తదితరు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో పడిపోయిన భారీ కటౌట్

వాహనదారుకు గాయాలు

పంజగుట్ట: ఈదురు గాలులతో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం, ప్రగతిభవన్ ముందు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ కటౌట్ పడి ఓ వాహనదారు గాయపడిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రగతిభవన్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు భారీ కటౌట్‌లు పెట్టించారు.

శనివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు గ్రాండ్ కాకతీయ హోటల్ ముందు ఏర్పాటు చేసిన భారీ కటౌట్ కిందపడడంతో బేగంపేట నుంచి సోమాజిగూడ వైపు వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారు కటౌట్ కింద పడ్డాడు. దీంతో అతనికి గాయాలయ్యాయి. వెంటనే తోటి వాహనదారులు స్పందించి వెంటనే కటౌట్‌ను పైకి లేపి అతనికి నీళ్లు తాగించడంతో కోలుకుని తిరిగి వెళ్లిపోయాడు. వాహనదారుకు పెదవి, ఎడమ కన్ను కింద గాయాలయ్యాయి. ఈ ఘటన పోలీసుల దృష్టికి వచ్చేలోపే వాహనదారు అక్కడ నుంచి వెళ్లిపోయాడు.



జోడెడ్ల బండి.. జోరెంతోనండి!

మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం సందర్శకులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఓ విదేశీ వనిత ఎడ్లబండిని తోలుతూ ఇలా సరదాగా కనిపించింది.

సినీ తారల సందడి



సనత్‌నగర్: బేగంపేటలో సినీ తారలు శ్రీలక్ష్మీ, చరిష్మారెడ్డిలతో పాటు పలువురు మోడళ్లు సందడి చేశారు. నగరంలోని 25 బ్రౌన్ బేర్ బేకరీల కస్టమర్లకు బహుమతులు అందించే కార్యక్రమాన్ని శనివారం బేగంపేటలోని బ్రౌన్ బేర్ బేకరీలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ తారలతో పాటు మోడళ్లు నిర్వహించిన ఫ్యాషన్ షో అదరహో అనిపించింది. బ్రౌన్ బేర్ బేకరీల ద్వారా కొనుగోళ్లు జరిపే కస్టమర్లకు అందజేసే కూపన్లను జూలై ఒకటిన డ్రా తీయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఫిలింనగర్‌లో దారుణం

- మగశిశువుకు జన్మనిచ్చిన బాలిక
- పసికందును రోడ్డుపై వదిలేసి వెళ్లిన వైనం
- కాపాడిన 108 సిబ్బంది
- బాలికను మోసగించిన జేసీబీ డ్రైవర్‌పై కేసు నమోదు

ఫిలింనగర్: ఫిలింనగర్‌లో దారుణం చోటుచేసుకొంది. మైనర్ బాలికను ఓ యువకుడు ప్రేమపేరుతో లోబర్చుకోగా...ఆ బాలిక గర్భం దాల్చింది. శనివారం తెల్లవారుజామున ఆ బాలిక మగశిశువుకు జన్మనిచ్చింది. ఏం చేయాలో తోచని ఆ శిశువును ఇంటిముందు రోడ్డుపై వదిలేసింది. హృదయ విదారకమైన ఈ ఘటన ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఫిలింనగర్‌లోని పద్మాలయ అంబేడ్కర్ నగర్ బస్తీలో నివసించే మైనర్ బాలిక (17) శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో తన ఇంట్లో మగ శిశువుకు జన్మనిచ్చింది. ఇందుకు తల్లి సహకరించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత 3.14 గంటల ప్రాంతంలో బస్తీ నిద్రిస్తున్న సమయంలో నవజాత శిశువును పాత్తిళ్లలో పెట్టుకొని రోడ్డుపై వదిలేసి ఇంట్లోకి వెళ్లిపోయింది. కొద్ది సేపటి తరువాత గుక్కపెట్టి ఏడుస్తున్న చిన్నారి రోదనలు విన్న ఎదురింటి మహిళ బయటకు వచ్చి చూడగా చిన్నారి ఏడుస్తూ కనిపించింది. చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసింది. చిన్నారి ఎవరై ఉంటారని ఆరా తీస్తుండగా స్థానిక బస్తీ నేత సుధాకర్‌రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌లో చిన్నారిని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి ఆరోగ్యంగానే ఉందని, వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ చిన్నారిని ఎవరు వదిలేసి వెళ్లారు అన్న కోణంలో పోలీసులు ఇక్కడి సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఓ బాలిక చిన్నారిని ఎత్తుకొని ఇంట్లో నుంచి బయటకు వచ్చి ఇంటి ముందు వదిలేసి తిరిగి వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఆరా తీస్తే అక్కడే నివసిస్తున్న బాలికగా స్థానికులు గుర్తించారు. ఎందుకిలా చేశావని అడిగితే ప్రేమించిన యువకుడితో గర్భం దాల్చిన విషయాన్ని, పెళ్లికి పెద్దలు అంగీకరించకుండా గొడవలు జరుగుతున్న పరిణామాలను పోలీసుల దృష్టికి తీసుకొచ్చింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బాలస్వామి (24) అనే జేసీబీ డ్రైవర్‌తో ప్రేమ ఏర్పడిందని, కొద్ది రోజులు కలిసి తిరిగామని, ఈ నేపథ్యంలోనే గర్భం దాల్చినట్లు పోలీసులకు బాలిక ఫిర్యాదు చేసింది. తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడమే కాకుండా, రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతుండటంతో తాను గర్భం దాల్చిన విషయాన్ని దాచిపెట్టాల్సి వచ్చిందని బాధితురాలు పేర్కొంది. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులు బాలస్వామిపై పోక్సో చట్టం, ఐపీసీ 376 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



శిశువుతో 108 సిబ్బంది

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

సాక్షి, సిటీబ్యూరో: ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సావిత్రిబాయి పూలే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎగ్జిబిషన్ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వినూత్నమైన వస్త్రాభరణాలతో పాటు చక్కని సృజనతో మహిళలు రూపొందించిన హస్తకళా ఖండాలు ఈ ప్రదర్శనలో లభ్యమవుతున్నాయి. విద్యార్థి దశ నుంచే వ్యాపార రంగం వైపు అడుగులు వేసి ఎన్నో స్వచ్ఛమైన కళాఖండాలను కాగితంపై రూపొందించిన నాగవాణి, రజిత, హరిణిల పర్యవేక్షణలో ఈ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ నెల 5న ప్రారంభమైన ఈ ప్రదర్శన ఆదివారంతో ముగియనుంది.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

- **Orange Auto Pvt. Ltd., Demo Cars for Sale Harrier XZA+DT, Safari XZA+ Nexon XZA+ (O) DT, Tigor XM EV, Tiago XZA Tigor XZ + Altroz XZ + Punch XZ +, Punch Amt UnRegistrated Cars Available at best price less km Driven and good condition only limited Stock avail benefits up to 1L* on new cars. Ph: 7799911641, 7799942909.** [HA.93695]
- **RTC 3 Hire Buses Eicher** (Express) 51 Seater, Model 2019, For Sale. Call me Interested Persons only. Contact: 9700444477 [H-780905]
- 43 సీటర్స్ **Swaraj Mazda** స్కూల్ బస్ అద్దెకు కలదు. ఇంజనీరింగ్ కాలేజ్ లేదా స్కూల్స్‌కి ఇవ్వబడును. Good కండిషన్. Ph: 9346345655 [H-780916]

Education

- డైరెక్ట్ ఫైనల్‌ఇయర్ 10th, ఇంటర్, డిగ్రీ, PG, డిప్లొమా, 100% పాస్ గ్యారంటీతో జులై పరీక్షల్లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి, ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు ఫోన్ : 6305979755 [H-781429]

Real Estate

- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6949]
- **Chance to Invest Plots Near** Growth Areas Farm Plots 827-3499/-, DTCP 5799/-, HMDA 11999/-, YTDA 16499/-Sqy. Only. Ph : 7013732055 [H-797648]

BUILDING & CONSTRUCTION

- ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్ వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్ తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-796797]

BUILDING MATERIAL

- మీ భూమి/ప్లాట్ లోని లోతట్టు ప్రాంతమును మట్టితో చదును చేయదలచుకున్నారా? అయితే మమ్ములను సంప్రదించగలరు. ఫోన్ : 7660011002. [H-797698]

COMMERCIAL

- **Banjara Hills, Road No. 10, Hyderabad Commercial Space For Lease G+2 (9000Sqft. Each Floor) @ Rs. 22 per Sft. Ph: 9700906998** [H-780907]

COMMERCIAL SPACE FOR SALE

- **Commercial Space 5000-10,000Sft.** for Sale, 3rd & 4th Floor @ Main Ratan Towers, Near Ramkote X Roads, Kachiguda, GHMC approved & Bank Loan Facility available. Contact: 9849010077, 6301870439. [HA-1688]
- **DSNR, Chaitanyapuri, Hanuman** Nagar 3rd Lane Near SBI Commercial Complex G+3, Building 373 Sq. Yds. 8132 Sft. Cont.: 9989096120 [H-781225]

LAND FOR SALE

2500sq yard sale at (V) Dontanpalli, (M) Shankarpally in front of ICFAI collage full compound wall per sq yard Rs.32000/- negotiable. Full water 9347768712 8008007786

FLAT FOR SALE

- **Duluxe 2/3 BHK Flats, HMDA Approved in Green Fort, Kuntloor Near Hayathnagar, Starting @ 45L. Ph: 8008003349, 9948224118** [HA-274]
- **Dilsuknagar: E/F, 2 BHK (1050 sft)** flat, 2nd floor, wood work, Car parking, 13 years old, 24hr water, 100% Vastu, Loan, 48.5 Lakhs. Ph: 9618970984 [H-780913]
- **Flat 3BHK 56 Lakhs (Fixed) 15 yrs** Old, Sri Lakshmi Residency, Tarnaka, E/F, 1320 Sft. UDS-35 Sq.yds, Near St. Anns School, Ph: 8978974761, 7386734669. [H-780911]
- **2705 sft @5500 per sft 600000 amenities Independent floors five each floor one flat sundaram colony gated community Rukmini enclave Bolaram nearby Kompalli Suchitra and Karimnagar Road. Ph: 9949077488** [HA-93715]
- **Mallapur, Near Nacharam, Habsiguda 3BHK Premium Flats, For Resale, Gated community, Club House, Ready to Occupy. Brand New Call: 9502429292.** [H-780818]
- **3&2 BHK Flats New Spacious** 3BHK (2200Sft) & 2BHK (1025Sft) Flats for Sale at Mohan Nagar, Kothapet, Ph: 9030223854, 9032441403. [HA-2774]
- **Kollur Villas 150-500 Sq. Yards & Flats 26 Floors Hi-Rise 2,3 & 4BHK, 1050 Sft. to 2625 Sft. Flats for Sale. Ph : 9160038422** [H-780908]
- **Jeedimetla, TSIIC Colony, Shapur** Elite County, 2&3BHK, 1000Sft-1550Sft, GYM, Function Hall Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-780859]
- **Rajapushpa Provincia Apartments** - Kokapet, Beside My Home Avatar, Ring Road Facing, 3BHK 2 Flats, 23000 Sft. and 1730 Sft. 38th Floor, World Class Amenities, Investors share for Sale. Ph: 9848565240, 9908600433. [H-780862]

HOUSE FOR SALE

- చెంగిచెర్ల బస్ డిపో హిమగిరి కాలనీ లో న్యూ Indp. హౌస్, 184 Yds. G+1 E/F. 122 G+1 N/F & చౌదరిగూడలో 167 E, W/F రెడీ టు Occupy, లోన్ కలదు. ఫోన్ : 9246577319. [HA-93608]
- వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ / వెస్ట్ 270 గజాలు, న్యూ డూప్లెక్స్ హౌస్, G+2, 4800Sft. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626 [HA-1686]
- **133 Sqyds, E/F INDP House, G+1, Datta Sai Colony, Near ICOM Factory, Bandlaguda, Nagaram. Ph: 9912228481, 9912228489** [H-780912]
- **600Sq.y. Commercial Bldg Sale** @Heart of Capital Amaravati Mangalagiri Nr. AIMS, Rly Junction, Data Center & Autonagar, Ph: 8125559060 [H-780910]
- **Duplex house 150 sq.yards 2400 sft near Srikara hospital mytrinagar Miyapur Contact: 9391083029** [H-780870]
- **Gandhinagar Triplex House 223S/Yds Fully Furnished Exct Interiors, Home theatre, Internal Lift. Ph: 7032239023.** [HA-93751]

- **2BHK Flats & INDP Houses with** Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans. B.Bheem Reddy, Ph:8885060741, 9700974808. [HA-11221]

LAND FOR SALE

- మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్సాన్ పల్లి, ఆమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792886]
- **2 Acres @ Padalapally(v), Thoopran** (M), Medak (Dist), Sy.no.185/అ1, Rs. 1.30Cr, P/Acre, Clear Title, Negotiable. Ph: 9177533961, 9440886371 [H-797643]
- **Ibrahimpatnam, From Sagar Road 3** KM Karnamguda, Eliminedu Tata Airospace Road, 20 Gunts (1/2 Acre) N/F, 60 Feet Road, Ph: 9704175105, 9848456899. [H-781600]

LEASE

- **Building for Rent: 16,000Sft. Ground Floor at Rs.** 60/- Sft.-PEB Structure 24' Ceiling height Building for Rent at 60' Main Road Madhapur/Kaitlapur Flyover Connecting Road IDL Rainbow Vistas. Ph: 9912899458 [H-14671]
- **Abids, Methodist Complex Next to SBI Gunfoundry, Shops/Off, CES From 270 t0 11,000 Sft. On Words For Lease Call: 9502300199.** [H-780817]

PLOT FOR SALE

- 150చ.గ. ఇంటి స్థలం 4,25,000/లకే, విజయవాడ హైవే, చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర ఏపూర్ విలేజ్ నందు. GP లేఔవుట్, సెంటర్ కి ఎదురుగా 1000ఎ.(D.E.C) ఇండస్ట్రీ కలదు. ఫోన్: 9885879794 [HA-10920]
- DTCP అప్రూవ్డ్ లేఔట్ నాగార్జునసాగర్ రోడ్డుని ఆనుకొని RRR లోపల ఫార్మాసిటీకి దగ్గరగా ఓపెన్ ప్లాట్స్ (గజము 10,500/-) & విల్లాస్ (49Lac,) బుకింగ్ ఆఫర్ 5గ్రా గోల్డ్, ఫోన్ : 9479474797. [WB-10838]
- బెంగుళూరు హైవే షాద్‌నగర్ సమీపంలో రాజాపూర్ దగ్గర 104ఎ॥ మెగా ఫ్రూట్ ఫామ్‌ల్యాండ్ మరియు రిసార్ట్స్ గల వెంచర్‌లో ప్లాట్లు అమ్మబడును. బై బ్యాక్ ఆఫర్ కూడా కలదు. సంప్ర॥ 9603884488 [G-3085]
- విహారి న్యూసిటీ శ్రీశైలం హైవే కడ్తాల్ నియర్ ఫార్మాసిటీ RRR తలకొండపల్లి దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్లు గ॥ రూ. 8459/- మరియు EMI సౌకర్యం. కలదు. ఫోన్ : 9985469896 [H-796794]
- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 89773 06689 [B-53]
- బెంగుళూరు హైవే బూర్గుల, సంగం, రాయికోల మరియు సదాశివపేట్, యాదగిరిగుట్ట, తూప్రాన్ ఏరియాలలో DTCP లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును రేటు చ॥గ॥ 8వేలు-25 వేలు. ఫోన్: 8143225006 [H-793434]
- కుంట్లూరు, ZP రోడ్‌కి 4వ బిట్టు, 150 గజాలు, క్లియర్ టైటిల్ ఈస్ట్, నార్త్ కార్నర్ ప్లాట్ అమ్మకం, రేట్ 19,500, డైరెక్ట్ ఓనర్, నో కమీషన్. ఫోన్ : 8885120018. [H-781430]
- **655 Sq. Yds Huda Plot for Sale in Bhagyanagar Colony Phase-2, Kukatpally, Ph: 7032239023.** [HA-93750]
- **Sangareddy (Peddapur) DTCP & farm plots Launching on 25/06/23, Close to RRR Mumbai H/W G-Community. Ph: 7382126789** [HA-8010]
- **200Sq. ads. East Face 25 feet Road, Just** 200 mtr From Bandlaguda to Keesara Main Road @ 27,000 per Sq. ad, Bandlaguda, Keesara, Direct Contact Owner. Ph : 9494235326 [H-781500]
- **Plot for Sale in Gundla Pochampally, Kompally Measuring 300 Square Yards East and Park Facing. Only Serious Buyers. Ph : 6300694936** [HA-93606]

PROPERTY FOR SALE

- **We have GHMC, HMDA TDR. Contact: 8897525748** [HA-02561]

TO-LET

- సిరిసిల్ల గాంధీనగర్, లక్ష్మీటాకీస్ ఎదురుగా, మార్కెట్ ఏరియాలో 3 షెటర్లు, 4 ఫ్లోర్లు, (ఫ్లోరుకు 1000 చ.ఫీట్లు) మొత్తం 3000 Sq. Ft. గల బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9440488956, 9490257222. [K- 1219950]
- **Banjara Hills, Road No.3, Almond** House Backside, 3 BHK(2000 sft) Flat for Rent in Meghana Residency, 2nd floor, 2 Car Parking. 9440183386 [H-792900]

VILLA FOR SALE

- **New-age Design premium villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact + 91 7353585358 Sark Projects** [HA-93676]

WANTED PLOT

- **We Buy old DTCP & HMDA Resale** Plots in Maheshwaram, Pedda golconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad. 9908224832 [HA-1713]

Services

- **Any type of recovery Cheque bounce property** litigation family property litigation Bank settlement court cases illigal land grabbing & GHMC work 100% work recovery. 9642150000. [H-781384]

ASTROLOGY

- వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్రసిద్ధి పొందిఉన్నారు, నాగసాధువులతో కలసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం. శివంరోడ్. ఫోన్ : 9866177085 [H-781634]

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును **Ph: 9100329739** [H-797550]

BUSINESS OFFER

- స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]
- డిగ్రీలు, అనుభవంతో పనిలేదు స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్ గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్ : 9989747897 [H-797647]
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

FOR SALE

- **Hotel For Sale in Goa at Calangute** Beach, 29 Rooms,with Swimming Pool, Bar & Restaurant, Spa, Price 35Cre Call: 9881931111, Broker Excuse. [HA-29536]
- **AAC Plant on Sale 530 Cum Per day Production Capacity AAC Blocks Manufacturing Plant on sale Situated at Malkapur Village near Chotupal Interested People Please Contact this No. 7995152222, 9347121089** [HA-02540]

INSURANCE

- కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11208]

INTERIORS

- **RZ Construction All Flat Interiors Exteriors Work Carpenter Sofa Doors Polish Pop Waterproof all Home Work. Ph : 9949360297** [H-780909]

INVESTMENTS

- **Buy Commercial Property @ 36L & Get Life Time Monthly 42K with 5% Increase in Every 5Yrs. Ph: 7799195959.** [H-797649]

HOME NEEDS

PEST CONTROL

- Satya's Pest Control చెదలు బొద్దింకల నివారణకై, బొద్దింకలు, జెల్, ట్రీట్‌మెంట్ కిచెన్ & బాత్‌రూం Rs. 599/- చెదల నివారణకై సంప్ర: 9292407781/82 [H-780871]

PERSONAL CARE

CHANGE OF NAME

- **I, Bansari Gaurang Parikh, R/o. Block-E 212, Faculty Staff Quarters, IIIT, Hyderabad. Professor CR Rao RD, Gachibowli, Hyderabad, have Changed my name to Bansari Neilkumar Shah, W/o. Neilkumar Milankumar Shah.** [HA-11234]
- **I, Swetha Naidu P, R/o. H.No. 24-1/3/8, Chanakyapuri, Anand bagh, Malkajgiri, Medchal Malkajgiri Dist. Pin-500047, have changed my name Pasupuleti Swetha for all records purposes.** [H-93757]

LOST

- **I Y Rakshitha D/o. Y.Bhaskar Lost my** Certificates class 10th & Intermediate at Balanagar Surroundings on 22nd may 2023. if found/seen plz call: 9963105317 [H-781383]

MARRIAGE SERVICES

- మాల (క్రైస్తవ, హిందూ) వివాహ పరిచయ వేదిక. ది. 10-06-2023 సా. 4 నుండి రా. 8గం. వరకు. 105, సూర్యలోక్ కాంప్లెక్స్, opp:SBH, గన్‌ఫౌండ్రీ, అబిడ్స్, హైదరాబాద్. ✆ 94405 45049. [B-1165182]

OLD AGE HOME

- శ్రీ గురుపాదుక వృద్ధాశ్రమం పక్షవాతంతో మంచాన పడ్డవారు వృద్ధులు, మానసిక వికలాంగులు 24గం॥ వైద్యపర్యవేక్షణలో నడుపబడును. ఫోన్: 8125427101. [H-781635]

TOURS & TRAVELS

- **S.V.Tours:** వైష్ణోదేవి, రామేశ్వరం, కర్ణాటక, గుజరాత్, ఉజ్జయిని, సంప్రదించండి: 9030123243, 7386579123 [H-796902]
- జూలై 9 అమర్‌నాథ్ యా10రో 12యా జూలై 28కాశీ యాత్ర 9నిద్రలు 12రో 17యా ఆగష్టు 27 నేపాల్ యాత్ర. భో.వ.తో Non AC Package మా టూర్స్. ఫోన్: 9493652100, 6304230161. [H-796795]
- 29/6 రామేశ్వరం యాత్ర 22యా॥, 10రో॥, 28/7 కాశీలో 9ని॥, 13రో॥ 19/8 కర్ణాటక యాత్ర ఆగష్టులో కాశీ, నేపాల్, ముక్తినాథ్ 14రో॥, 18/11న 8 జ్యోతిర్లింగాలు 5 ద్వారకలు, భాస్కరావ్. Ph: 9848486847 [H-781636]
- రామేశ్వరం ఆగష్ట్-29, కాశీ కార్తీక మాసం 9 నిద్రలు నవంబర్ -15, సంప్రదించండి: **Ph: 7702108471, 9440734701** [H-780915]

Wanted

- జీడిమెట్ల హోటల్‌లో పనిచేయుటకు సప్లయర్స్, క్లీనింగ్ బాయ్స్ కావలెను. మంచి జీతం + భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9848454499/ 8367679977 [H-780872]
- టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, కలెక్షన్, డ్రైవర్లు, గార్డెన్ వర్కర్లు, మేస్త్రీలు, హెల్పర్లు, సూ॥ వైజర్స్, ఆయాలు, 10-డిగ్రీ, Age:18-72, జీ.10- 20k +ఫ్రీ హాస్టల్@9505261777ఉప్పల్, బాలాపూర్. [H-797650]
- అమీర్ పేటలో పెద్దాయనను చూసుకొనుటకు మగ మనిషికావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి సౌకర్యం కలదు. సంప్ర: 8367679977/ 8367676677 [H-780873]
- లేపాక్షి హెల్త్ కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18k. ఏజెంట్ కమీషన్ 6k. ఫోన్: 9640400073 [HA-284]
- పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788702]
- 24 గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, వృద్ధుల సేవ చేయుటకు అర్జెంటుగా 18-50సం॥లో లోపు అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీ/పు కా॥, జీ:15 -18వేలు, రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9398165519. [H-796796]
- గో రక్షకు సహకరించి 1000రూల నుండి 25000రూ లు ఆదాయం లేదా 10000రూల నుండి అంచలంచెలుగా 1000000రూలు అప్పు పొందు వివరములకు. సంప్ర: 9502907465 [H-780704]
- కూకట్‌పల్లిలో **Store Sales Man &** హౌస్ కీపింగ్ జెన్స్ కావలెను. ఏరియాల వారీగా **Hyd** లో జీతం: **13000 to 15K** ఫోన్ నం: **9642279111** [H-781327]
- డైరెక్ట్ జాబ్ 15-50సం॥లు లోపు మహిళలు/పురుషులు అర్జెంట్‌గా కావలెను. ఫ్రీరూం+భోజనం+జీతం:16-30వేల వరకు. అనంతపూర్. ఫోన్ : 9966310431 [HA-10831]
- షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]
- సైన్ బోర్డ్ వర్కర్స్ & సూపర్ వైజర్స్: ఫ్లెక్సీ, ఎసిపి బోర్డ్స్ లో అనుభవం గలవారు & హెల్పర్స్ కావలెను. బెస్ట్ ఐడియాస్ అడ్వర్టైజింగ్, DSNR. ఫోన్ : 9963999123, 040-29887188. [H-93749]
- **KPHB** నందు, హౌస్‌కీపింగ్ కంపనీ కొరకు, ఇల్లు మరియు బాత్‌రూం క్లీనింగ్ చేయుటకు వర్కర్స్ కావలెను. సాలరీ 12500-17000/- ఫోన్: 8341451247. [H-788701]
- **VB** డెవలపర్స్ అమీర్‌పేట్ న్యూబ్రాంచ్‌కు టెలికాలర్స్ - 12, టీంలీడర్స్ - 4, టీంమేనేజర్స్ - 2, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ -10, PA & రిసెప్షనిస్ట్. జీ: 8K-25K, ఫోన్: 7995859102 [H-781223]
- ఘట్‌కేసర్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ వంటచేయుటకు భార్యా, భర్తలు మరియు క్లీనింగ్ స్టాఫ్ కావలెను. రూం సౌకర్యం కలదు. ఫోన్ : 9848239955, 9573736363 [H-796901]
- **Pest Control** ఆఫీస్‌లో పని చేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. స్పాట్ జాయినింగ్ Near by Bowenpally. ఫోన్ : 8466959595. [HA-797500]
- హైదరాబాద్ లో పనిచేయుటకు అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నం.: 7816037677, 7799960321 [HA-163]
- HYDలో పనిచేయుటకు యంగ్ & డైనమిక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: (16వేలు)+ఇన్సెంటివ్ (Upto 1 Lack). Qly.: టెన్త్/డిగ్రీ, uPVC SVS డోర్స్ & విండోస్ కంపెనీ. ఫోన్ : 8555872234, 8886433309 [H-780702]
- NRR అడ్వకేట్ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ బాయ్స్, ఉమెన్స్ జూనియర్ అడ్వకేట్‌లు కావలె ను. డైరెక్ట్ Send Resume Mail ID: ramarnandigama@gmail.com గాయత్రి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.-104, శారదనగర్, బాగ్ అంబర్‌పేట్. ఫోన్ : 9849068841 [H-780703]
- హైదరాబాద్‌లో: పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp/ సేల్స్‌మెన్, హెల్పర్, కావలెను. మంచి జీతం: R.P రోడ్ Sec-Bad & బోయిన్‌పల్లిలో కావలెను. Ph: 6301138273/ 8008082516 [H-788802]
- అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788801]
- వృద్ధాశ్రమంలో పనిచేయుటకు కేర్ టేకర్స్ (స్త్రీలు), వంట మనుషులు స్త్రీలు/పు కావలెను. ఉచిత వసతి, భోజనం. ఉప్పల్. ఫోన్ : 6309600600, 8099990000 [HA-93763]
- డైరెక్ట్ జాబ్ 100 మంది మహిళలు/50 మంది పురుషులు వెంటనే కావలెను. ఫ్రీ రూం+భోజనం +జీతం:16-30 వేలవరకు, ఏజెంట్స్ కు 5వేలు కమీషన్. ఫోన్:9966310431, 7799087387. [H-781499]
- హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీ:12వేల వరకు ఫ్రీ వసతి+భోజనం, వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, బేగంపేట్, ఫోన్: 9247192984, 8309998602. [H-793437]
- సుచిత్ర ఏరియాలో పనిచేయుటకు సె॥ గార్డ్ & హౌస్‌కీపింగ్ వారు కావలెను, సె॥ గార్డ్స్ 12 గం॥ డ్యూటీ, 15వేలు, హౌస్ కీపింగ్ 8గం॥ డ్యూటీ, 12 వేలు, సంప్ర: 9010000536, 9700833449. [H-780868]
- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. 08 Hrs Duty. 11,000/- + PF & ESI, Sunday Off. Q:10th (P/F), age 45 below ✆ 97034 65118 [B-159]
- గ్లోబల్ సర్విస్ కంపెనీ నందు గొప్ప అవకాశం, ఇంటివద్ద పనిచేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు. అర్హత 10th Above, 18+ అందరూ అర్హులే. ఫోన్ : 75697 63852 [V-794624]
- అనుభవంగల లేడీ డాక్టర్ MBBS, గైనకాలజిస్ట్ & ఫిమేల్ ల్యాబ్ టెక్నిషన్స్ కావలెను. సంప్ర. డాక్టర్స్ డైగ్నోస్టిక్ సెంటర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి. Hyd. ఫోన్: 7893812348 [H-797548]
- ప్రముఖ హోటల్‌లో హోటల్ క్లీనింగ్/Supply బాయ్స్ కావలెను జీతం: 9000-12000+ ఫ్రీ భోజనం వసతి కలదు. పోలీస్ అకాడమీ శివమందిర్ Hyd. Ph:9182970057 (10am-10pm intrested call me) [H-792893]
- ప్రముఖ ప్రైవేట్ ఆఫీసులో పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ & ఫీల్డ్ వర్కర్స్ పురుషులు కావలెను. జీతం:10000/- నుంచి 15000/-, నాగోల్. ఫోన్ : 7013525201. [H-778998]
- CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797547]
- టిఫిన్ సెంటర్ లో స్టాల్ బాయ్స్, సూపర్ వైజర్స్, టీమాస్టర్, హా॥కీ॥ స్టాఫ్ కావలెను. ఇక్కడే వుండి చేసుకునే వారికి జీతం+భోజనం వసతి కలదు. ఫోన్: 9652134626, 9666934949 [H-792896]
- ప్రముఖ హోమ్ కేర్ సర్వీసు: Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీ కేర్ ఇంటి/వంట పనికి, స్త్రీ/పురుషులు కా". జీతం: 16000/-, 25000/- రూమ్+భోజనం ఫ్రీ. Ph: 9390343765/9347148051 [H-788804]
- LIC లో ఫుల్ టైం/ పార్ట్ టైం ఏజెంట్స్ కావలెను. నెలకు 50,000 కంటే ఎక్కువ సంపాదించండి. కనీస విద్యార్హత 10th పాస్ & 18 సం॥లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, రిటైరైనవాళ్లు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు చక్కటి అవకాశం, వివరాలకు సంప్ర: 8919135109. [H-792891]
- పెట్రోల్ బంక్ లో పనిచేయుటకు హెల్పర్స్ - M/F, P/F టైం, భారత్ పెట్రోలియం, సంగీత్ క్రాస్ రోడ్, సికింద్రాబాద్, పర్సనల్ గా కలవండి. టైం: 10am-5pm. ఫోన్ : 8501879305 [HA-29563]
- చిక్కడపల్లి లో బ్యాంకు DSA లో పనిచేయుటకు (లోన్ కలెక్షన్స్) అనుభవం ఉన్న టెలికాలర్స్ స్త్రీ/పులు కావలెను. మంచి జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. Qly: 10th - Degree. ఫోన్ : 9959672756. [H-781690]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11209]
- అమీర్‌పేట్‌లో సెక్యూరిటీ సూ॥వైజర్స్ కా॥12గం. డ్యూటీ. జీ: 15వేలు. బేగంపేట్ & అమీర్‌పేట్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. డ్యూటీ. జీ: 13 వేలు. సంప్ర : 7032086797, 9949830907 [H-796788]
- చెన్నై అనురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. **73965 77077.** [T-149]
- **Urgent Required 4 No's House Maid Ladies Age 18-26. Tarnaka Sec-bad. Ph: 8125726969/ 7842615091** [HA-93741]
- **Urgently Required Telecallers (Female)** - 3Nos. & Office Executives (Male)-1 Nos. For Insurance Firm, Qual: Any Degree, Location: AS Rao Nagar, Mob.: 9014678183 [H-781438]
- **Urgently Hiring M/F Field Executives** in Hyd/Sec-bad with 2-3 yrs work Exp. in Paytm, Gpay & Phonepe, Qly: Any Degree at Dammaiguda. Ph : 8143611625 [HA-11233]
- **Require Exp Team Leaders Callers** Tracers for reputed Bank DSA Attracrtive Salary+Incv. SM Associate Plot No. 1, Lakshmi Classic Beside ESI Erragadda. Ph:9182230050. [H-780819]
- **Wanted Computer Operators Tally Intract or Any medical & Helpers in Medical C & F Autonagar, Hyderabad. Ph : 9246244041.** [H-797483]
- **Req. Exp Telecallers (F) for reputed Bank DSA @ Tarnaka & Vanasthalipuram. Direct job. Fixed Salary.Ph:9989222459,8790153029** [HA-93682]
- **Work from home in Corporate Co.,** Retd. / VRS, Housewifes, Employees, Unemployees M/F, P/F Time, Age: 35+ only. Ph :7013794440 [HA-93564]
- **DTP Operators with Photo Shop & Coral** Draw Desiners & Receptionist (F), Acrylics acp Walking Worker's, Welding Worker's & Redium DTP Operators Required. Good Package. Vanasthalipuram. Ph: 9246106629 [H-781498]
- **Wanted HR Min Exp 3years** M/F F/T to work in Reputed Jewellery Showroom in Jubilee Hills Walk in Interview Ph : 9912525467. [HA-11224]

FACULTY TEACHERS

- **St Alphonsa G. School LB Nagar,** Reg. Telugu, Social, Phy, P/F VI - X, Comp, Maths I-V, PET & Pri Primary. Contact: 9985523143, 8297384784 [H-781224]
- **Wanted Teachers-6th to 10th Cl.** *Mathematics, * English, * Biology, St. Thomas High School, DSNR, Ph: 040-24146177, 9966638030. [HA-2762]
- **Littleflower GR. H.S @Thurka yamjal Requires high School English/ Social F/T and Physics P/T. Salary Neg. Ph: 8142339909** [H-780914]
- **Wanted High School Teachers for all subjects Kakatiya Group of Schools. Ph: 9182385287, 9666222211** [H-796900]
- **Krishnaveni Talent High School,** Req: Experienced Teachers Higher English, Maths, Phy, Telugu from VI to X class. Ph: 9640413300, 9866272235 [HA-11237]
- **Wanted Teachers Part & Full time for I-X all subject, Rising Sun HS, Warasiguda, Sec-bad. Ph: 9247173933, 9160953933.** [HA 93765]
- **English Teachers' Training to Get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu. Inst. Contact : 9248481331** [HA-14667]
- **Req. Staff for Rep. Inst. In Hyd. Sr** Faculties for Maths, Physics, Zoology, Commerce, Computers, Arabic & Sanskrit, Comp. Operator Specialized in MS Office Manadatory. Ph: 9052016313, 9666156313, jobsatsrichandra@gmail.com [HA-780705]
- **Wanted Academic Incharge for Primary School, High School Mathematics and Science Teachers with Good Qualification for Matrusri E&L School (SSC Board) at Nallakunta. Very good Salaries as per Market Standards. (Negotiable) Ph: 9949052606/ 7331129454. Please Contact Immediately** [HA-11418]
- **Wanted Teachers Primary and Higher Classes All Subjects. Office Staff at Suraram Colony. Ph : 9550788321.** [HA-11232]
- **Wanted Teachers For Abhaya Pradha** Speech School. Q: Diploma (H.I/M.R), Special B.ED/ Degree/Inter (E/Medium) Adress: Near Cable office, Nacharam. Ph: 9949494809 [H-779000]
- **Req: Pre-Primary, Primary & High** School Teachers, Opp: TKR College, L.B. Nagar, Qly.: Any Degree, Sal: 12K-16K. Ph: 9618253290, 7680803231. [H-781437]
- **Required Teachers: Required full-Time teachers for teaching Science and Mathematics to higher classes and all subjects to primary in a reputed school at Begum Bazar. Also required computer operator and office assistant. Contact: 9849045914.** [HA-93557]
- **Wanted Teachers Nur-10th All Sub jects** Aaya & Watchman (Room Availa ble) Wishdom High School, Kukatpally. Ph : 9182934762, 9160739456. [H-781378]
- **Wanted Part Time faculty for Maths,** Physics, Chemistry to teach for JEE/NEET long Term Batch@ our Institute. Good Salary. Ph: 9885609184 [H-780906]
- **Teachers wanted to teach Maths,** Science subjects for 3rd to 8th classes. Rainbow School, Papireddy Nagar, Jagathgirigutta. ✆ 99489 51100 / 73968 24003 [B-1111]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.